ఎంసీహెచ్ వైద్యుల సేవలు అభినందనీయం

● కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్5: పెద్దపల్లి ఎంసీహెచ్ వైద్యుల సేవలు అభినందనీయమని కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రశంసించారు. గర్భిణులు క్రిటికల్ పరిస్థితిలో ఉన్నప్పటికీ ధైర్య సాహసాలతో ఆపరేషన్ చేసి తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా మెరుగైన సేవలందించి సురక్షిత ప్రసవాలు చేసిన వైద్యులు, సిబ్బంది పని తీరును కలెక్టర్ అభినందించారు. దొంగతుర్తికి చెందిన గర్భిణి మౌనిక 70 వేల ప్లేట్‌లెట్స్‌తో గత నెల 24న పెద్దపల్లి ఎంసీహెచ్‌లో చేరగా వైద్యులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. ప్లేట్‌లెట్స్ ప్లాస్మా ట్రాన్స్‌ఫ్యూజ్ చేసి గత నెల 25న ఆపరేషన్ చేయగా తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని వివరించారు. పెద్దపల్లికి చెందిన సయ్యద్ చాందిని క్లిష్ట పరిస్థితులలో అడ్మిట్ కాగా ఆపరేషన్ చేస్తున్న క్రమంలో తీవ్ర రక్తస్రావమైందని, డాక్టర్ల బృందం అప్రమత్తమై మూడు యూనిట్ల బ్లడ్ పేషెంట్‌కు అందించి ప్రసవం చేసి తల్లి బిడ్డను కాపాడారని తెలిపారు. కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన మేడే స్వాతి హైబీపీతో దవాఖానలో చేరగా, 9 నెలలు నిండిన పేషెంట్‌కి హై రిస్క్ ఉన్నందున తగిన చికిత్స చేసి ఆపరేషన్ చేశారు. స్వాతికి 4.6 కేజీల బిడ్డ జన్మించడం విశేషమని తెలిపారు. క్రిటికల్ పరిస్థితుల్లో కూడా ఈ మూడు ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన డీసీహెచ్ఎస్ డాక్టర్ కే శ్రీధర్, డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్ కుమార్, వైద్యులు, వైద్య సిబ్బందికి అభినందించారు.

విధుల్లోకి తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్ 5: తెలంగాణ సాంఘిక గురుకుల విద్యాలయాల సిబ్బందిని ఎలాంటి షరుతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని ప్రజా ఫంట్ జిల్లా నాయకుడు గుమ్మడి కొమురయ్య, గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకుడు దార మధు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి పత్రం అందజేసి సమస్యలు వివరించారు. ఇక్కడ కేఎల్ మూర్తి, ఉత్తెర్ల మహేశ్, దుర్గం కుమార్, భాస్కర్, శ్రీనివాస్, అరవింద్, సురేశ్, లింగయ్య, రామకృష్ణ, రాజమౌళి, సంతోశ్, ధర్మచారి, రాజేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

మంథని : నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్, బీఆర్ఎస్ నాయకులు

పెద్దపల్లి కమాన్: ఉపాధ్యా వేడుకల్లో హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయులు

సుల్తానాబాద్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

పెద్దపల్లి, సెప్టెంబర్5: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రలోని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్, జే అరుణ శ్రీ డాక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా మొదలై రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాలయుగా ఎంపికైన 42 మంది టీచర్లను సన్మానించారు. డీఈవో డీ మాధవి, డీసీఈబీ కార్యదర్శి వీ హనుమంతు ఏసీజీఈఎం రాంరెడ్డి, సమగ్ర శిక్ష సమన్వయకర్త పీఎం షేక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 5: పెద్దబొంకూర్‌లోని మదర్‌థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనర్సయ్య, కాసులపల్లిలోని ట్రినిటీ పాఠశాలలో హెచ్ఎం అడుప బాపురెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబర్ 5 : మండలంలోని అన్ని ప్రభుత్వపాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మంజాల హరికృష్ణగౌడ్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

సుల్తానాబాద్, సెప్టెంబర్ 5 : మండల కేంద్రలోని ఎమ్మార్సీలో ఉత్తమ ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్లు హన్మాండ్లు, రాజిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా స్థానిక పునరావస కేంద్రంలో మానసిక వికలాంగులకు అన్నదానం చేసి అనంతరం ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్‌కుమార్, వల్స నీలయ్య, జూలూరి అశోక్, మాటేటి శ్రీనివాస్, దీకొండ భూమేశ్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, పల్ల శరత్‌కుమార్, తమ్మనవేని సతీశ్, చకిలం వెంకటేశ్వర్లు ఉన్నారు.

ధర్మారం,సెప్టెంబర్5: ధర్మారంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి, నంది మేడారంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్,క్లబ్ రీజినల్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించి మొక్కలు అందజేశారు.

పెద్దపల్లి: సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యేలు, కలెక్టర్, అదనపు కలెక్టర్లు

ఓదెల, సెప్టెంబర్ 5: బాయమ్మపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను యాదవ సంఘం మండలాధ్యక్షుడు కావటి రాజుయాదవ్ సత్కరించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు.

ఉపాధ్యాయులే కీలకం

జ్యోతినగర్, సెప్టెంబర్ 5: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఎన్టీపీసీలోని విశ్వభారతి స్కూల్‌లో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేడుకలను ప్రారంచారు. అనంతరం విద్యార్థులు బోధన ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఇక్కడ విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్, హెచ్ఎం తిరుపతిగౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, సెయింట్ జోసెఫ్ స్కూల్ హెచ్ఎం నోవెల్ జోసెఫ్, ఆశాలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జడ్పీ హైస్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో హెచ్ఎం జయరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పర్సన్ తిరుమల, సీఆర్పీ రాంకుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

జ్యోతినగర్(రామగుండం), సెప్టెంబర్ 5: రామగుండంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఉపాధ్యాయులను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి రూ. 2.40 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

సింగరేణి హైస్కూల్‌లో...

గోదావరిఖని, సెప్టెంబర్ 5: ఆర్జీ-1 సెక్టార్ 2 సింగరేణి హైస్కూల్‌లో ఆర్జీ-1 పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌బాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సిమ్స్ వైద్య కళాశాలలో...

ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 5: పట్టణంలోని సిమ్స్ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఇక్కడ వైద్యులు ఫరీద్, శ్రీదేవి, అనంత్ బాబు ఉన్నారు. యూనివర్సిటి పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రమాకాంత్, అధ్యాపకులు విద్యార్థులు ఉన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కృష్ణవేణి, ఆపిల్‌కిడ్స్ పాఠశా లల్లో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయకిషన్ ఓజా, మంజుల శ్రీనివాసరెడ్డి, గాలి సునీత, ఉపాధ్యాయులు ఉన్నారు.

సెక్టార్-3 పాఠశాలలో

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 5 : పట్టణంలోని సింగరేణి పాఠశాలలో ఆర్జీ-2 ఏరియా డీజీఎం(ప) ఎస్ అనిల్ కుమార్ సర్వేపల్లి చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2023-24లో పదో తరగతిలో అత్యుత్తమ ఫలితా లు సాధించిన సందర్భంగా యాజమాన్యం నగదు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ నగదును ఉపా ధ్యాయులకు అందజేశారు. హెచ్ఎం సుందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ, సెప్టెంబర్ 5: గోదావరిఖని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ కేంద్రంలో ప్రముఖ న్యాయవాది జనగాం శ్రీలత ఆధ్వర్యంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహిళా న్యాయవాది వరలక్ష్మి, ఆశ్రమ నిర్వాహకుడు రాజయ్య, జీ.తిరుపతి, దేవి లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

కమాన్‌పూర్, సెప్టెంబర్ 5 మండలకేంద్రంలోని ఆపిల్‌కిడ్స్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంచారు. అనంతరం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. ఎస్ఐ కే ప్రసాద్, కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి, ఉన్నారు. జూలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లిష్ టీచర్ నాగరాజును విద్యార్థులు, తల్లిదండ్రులు సన్మానించారు. యూత్ సభ్యులు బొమ్మగాని అనిల్ గౌడ్, తోటరాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మంథని రూరల్, సెప్టెంబర్5: మండలంలో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొన్ని పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులు కాగా, మరి కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు.

రామగిరి, సెప్టెంబర్ 5: కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం శోభన్ రావు, చంద్రశేఖర్ రెడ్డి సర్వేపల్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు. సెంటినరీకాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, హెచ్ఎం బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్‌బాబు, అనిల్‌కుమార్, రంజిత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్తారం, సెప్టెంబర్ 5: ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో సందడి చేశారు. దరియాపూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీడీవో విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సర్వేపల్లికి నివాళి

మంథని, సెప్టెంబర్ 5: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలోని సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, మాచిడి రాజు గౌడ్, ఆరెపల్లి కుమార్, కాయితి సమ్మయ్య, నాయకులు పాల్గొన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల్లో విధులకు వెళ్తున్న ఉపాధ్యాయులను ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రావణ్‌కుమార్, డీసీ శారద సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్ 5: సుభాష్‌నగర్‌లోని పాత తెల్ల కల్లు దుకాణం పక్కన ఉన్న డ్రైనేజీని ఆక్రమించి సీసీ రోడ్డు వేశారని, దీంతో పెద్దపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట నీళ్లు అధికంగా నిలుస్తున్నాయని దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం పేర్కొన్నారు. డ్రైనేజీని ఆక్రమించిన వారిపై తిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. డ్రైనేజీని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కమిషనర్ వెంకటేశ్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ అంబాల నరేశ్ ఉన్నారు.

మున్సిపల్‌లో వైద్యశిబిరం

పెద్దపల్లి, సెప్టెంబర్5: పెద్దపల్లి మున్సిపల్ కార్యాయలంలో గురువారం రాగినేడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్ షాహీదా సబీర్ ఖాన్, రాగినేడు పీహెచ్‌సీ ఎంఎల్‌హెచ్‌పీ మమత, ఏఎన్ఎం నిర్మల, ల్యాబ్ టెక్నీషియన్ అభిషేక్, ఆశా కార్యకర్తలు మమత, మాలతి, పద్మ, వాణి పాల్గొన్నారు.

ఎస్సీలకు కేటాయించాలి

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్ 5: స్థానిక సంస్థల ఎన్నికల్లో హనుమంతునిపేటను ఎస్సీలకు కేటాయించాలని గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో గురువారం వారు మాట్లాడారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో 2019లో కొత్త పంచాయతీలు ఏర్పాటు చేసి రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. కొత్త పంచాయతీ అయినా నేటికీ రిజర్వేషన్ రాకపోవడంపైన అనేక అనుమాలున్నాయన్నారు. అధికారులు స్పందించి హనుమంతునిపేటకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆరెపల్లి తిరుపతి, పల్లే శాంతిరాజు, రాకేశ్, రాజేశ్, సుమన్, నవీన్, నగేశ్, రమేశ్, శ్రీకాంత్ ఉన్నారు.

రెండు రోజులు నీటి సరఫరా బంద్

కోల్‌సిటీ, సెప్టెంబర్ 5: నగరంలో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రధాన పైపులైన్ లీకేజీ మరమ్మతులు జరుగతున్న దృష్ట్యా గురు, శుక్రవారాల్లో తాగునీటి సరఫరా ఉండదని, ప్రజలు గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దావు రాజిరెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబర్ 5 : గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా దావు రాజిరెడ్డిని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

పెద్దపల్లి కమాన్, సెప్టెంబర్ 5 : పెద్దపల్లిలోని ఇండియా మిషన్ హైస్కూల్ విద్యార్థి సాహెద్ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు కరస్పాండెంట్ ధనుంజయ్‌రెడ్డి తెలిపారు. ఇటీవల ఒంగోలులో జరిగిన ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో అండర్-14 విభాగం కటాలో బంగారు పతకంతో పాటు కుమితిలో గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించినట్లు వివరించారు. హెచ్ఎం జయరాజ్, కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి, టీచర్లు భాగ్యలక్ష్మి, అనూష, జ్యోతి, ప్రేమలత, ప్రశాంత్, దాసు, రాజ్యలక్ష్మి, స్వప్న, సువర్ణ, శ్యామల, జ్యోతి, శోభారాణి,హసీన, స్రవంతి, రజిత, తేజస్వి ఉన్నారు.

అవినీతి కూపంగా రామగుండం బల్దియా

కోల్‌సిటీ, సెప్టెంబర్ 5: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అవినీతి కూపంగా తయారైందని, ఒకరిద్దరు రాజకీయ నాయకుల కనుసన్నల్లో అధికారులు పని చేయాల్సి వస్తుందని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆరోపించారు. గురువారం గోదావరి సమ్మక్క-సారలమ్మ గుడి వద్ద గల చెత్త డంప్ యార్డులో వాహన డ్రైవర్లు నరకయాతన పడ్డ సంఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. డంప్ యార్డు వద్ద ఎక్స్‌కవేటర్, సూపర్‌వైజర్ లేకపోవడంతో డ్రైవర్లు చెత్త కుప్పల్లో కూరుకుపోయి తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమకేమి పట్టనట్టు చోద్యం చూడడంపై దారుణమన్నారు. ఈ విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకొని డంప్ యార్డు సమస్యను పరిష్కరించి డ్రైవర్లకు విముక్తి కల్పించాలని కోరారు.

పరామర్శ

ధర్మారం,సెప్టెంబర్ 5: ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కాడె సూర్యనారాయణను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ గురువారం పరామర్శించారు. సూర్యనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. చికిత్సకు తనవంతు సాయం చేసి పూర్తిగా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, నాయకులు దేవి జనార్దన్, ఎండీ హాఫీజ్, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, ఓరెం చిరంజీవి ఉన్నారు.

పాఠశాలల తనిఖీ

సుల్తానాబాద్‌రూరల్, సెప్టెంబర్ 5: గర్రెపల్లి గురుకుల విద్యాలయం, భూపతిపూర్ కేజీబీవీని ఎంపీడీవో దివ్యాదర్శన్ రావు గురువారం తనిఖీ చేశారు. వంటగది, స్టోరూమ్‌ను పరిశీలించారు. ఆమె వెంట ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కార్యదర్శులు ఉన్నారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ

అంతర్గాం, సెప్టెంబర్ 5: మండలంలోని సోమనపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం భూమిపూజ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

న్యూట్రిషన్ డే

కోల్‌సిటీ, సెప్టెంబర్ 5: నగరంలోని 13వ డివిజన్ విఠల్ నగర్‌లో కార్పొరేటర్ రాకం లతాదామోదర్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ డే నిర్వహించారు . గర్భిణులకు సీమంతాలు, చిన్నారుకుల సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రసాన చేయించారు. తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లక్ష్మీపురం పీహెచ్‌సీ డాక్టర్ ఎం సరళి, పీహెచ్ఎం పారిజాతం, సీడీపీవో అలేఖ్య, సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎం జయ ప్రభావతి, విమల పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ కమిటీ సమావేశం

గోదావరిఖని, సెప్టెంబర్ 5: ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో రీజియన్‌కు సంబంధించిన సీఎంపీఎఫ్ కో ఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఉద్యోగుల సీఎంపీఎఫ్, పెన్షన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తున్న నేపథ్యంలో ఎన్‌సీడబ్ల్యూ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారంపై ఆర్జీ-1 ఏరియా ఇన్‌చార్జి జీఎం కే చంద్రశేఖర్, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి సమీక్షించారు. ఇక్కడ ఎస్‌వో టూ జీఎం రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, సారంగపాణి, హన్మంతరావు, ధనలక్ష్మీబాయి, శ్రీ హర్ష, గనుల సంక్షేమాధికారులు ఉన్నారు.

పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని వినతి

రామగిరి, సెప్టెంబర్ 5: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపీఎఫ్ లెక్కలు సరిచేసే చిట్టీలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు. రామగుండం సీఎంపీఎఫ్ రీజనల్ కమిషనర్ హరిపచోరికి వినతి పత్రం అందజేశారు.

గణేశ్ ఉత్సవ కమిటీ ఎన్నిక

కోల్‌సిటీ/ఫర్టిలైజర్‌సిటీ, సెప్టెంబర్ 5: వినాయక చవితి పురస్కరించుకొని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గణేశ్ ఉత్సవ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుర్మ సతీశ్ కుమార్, కార్యదర్శిగా ఆరెల్లి జలేందర్‌గౌడ్, కోశాధికారిగా పారుపెల్లి చక్రపాణిలను ఎన్నుకున్నారు. సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థలు ఉత్సవాలకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకులు అయోధ్య రవీందర్, ఈసంపల్లి వెంకన్న, మ్యాడగోని రవీందర్, వెంకటస్వామి, శ్రీనివాసరెడ్డి, సురేందర్, సంపత్ యాదవ్, బండ సమ్మన్న, పొన్నం అంజయ్య, లింగన్న, రాజు, సంపత్, అరవింద్, భరత్ పాల్గొన్నారు.

నంది మేడారంలో వైద్య శిబిరం

ధర్మారం,సెప్టెంబర్5: నంది మేడారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్ ప్రారంభించారు. వైద్యులు 120 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో డీటీసీవో ప్రోగ్రాం అధికారి సుధాకర్ రెడ్డి, ఎన్‌వీబీడీ సీపీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీరాములు, తహసీల్దార్ రజిత, ఎంపీడీవో ఐనాల ప్రవీణ్ కుమార్, ఎంపీవో రమేశ్, ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య,పలువురు డైరెక్టర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 5 : గణేశ్ నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ సూచించారు. సుల్తానాబాద్‌లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో గురువారం పొత్కపల్లి, జూలపల్లి, కాల్వశ్రీ రాంపూర్, సుల్తానాబాద్ పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ సుబ్బారెడ్డి, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, అశోక్‌రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

పెద్దపల్లి టౌన్, సెప్టెంబర్5: పట్టణంలోని ఏంబీ గార్డెన్‌లో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి సబ్-డివిజన్ పరిధిలోని గణపతి మండపాల నిర్వాహకులకు నిబంధనలు వివరించారు. మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ధర్మారం,సెప్టెంబర్5 : ధర్మారం పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పీస్ కమిటీ సభ్యులతో ఎస్ఐ శీలం లక్ష్మణ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మత సామరస్యం పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు.

సహకార సంఘాలు బలోపేతం కావాలి

జూలపల్లి, సెప్టెంబర్ 5 : గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు బలోపేతం దిశగా పయనించాలని జిల్లా సహకార శాఖ సూపరింటెండెంట్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం 'జిల్లా పశు సంవర్ధక శాఖ-జిల్లా సహకార శాఖ' సంయుక్త ఆధ్వర్యంలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల పనితీరుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘాల ఖాతాలు, వాటా పుస్తకాల నిర్వహణ, సభ్యుల ఓటరు జాబితా తయారీ, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ, గొర్రెల పెంపకం, సీజనల్ వ్యాధుల వివరించారు. సంఘాల నిర్వహణ సక్రమంగా ఉంటే ప్రభుత్వ ఫలాలు పూర్తిస్థాయిలో అందుతాయని పేర్కొన్నారు. మండల పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ అజారొద్దీన్, మండల క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు, విశ్రాంత ఆడిటర్ ప్రకాశ్ రెడ్డి, గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టాల మల్లేశం, నాయకులు బొప్పెనపెల్లి మల్లేశం, కొమ్మ ఐలయ్య, మెండె మల్లేశం, ఆవుల ఐలయ్య, మల్లెత్తుల కనకయ్య, కొమ్మ ఐలయ్య, పొలగాని సతీశ్ పాల్గొన్నారు.

యాదవ ట్రస్ట్ చేయూత

చెక్కు అందజేస్తున్న యాదవ సంఘం నాయకులు

ధర్మారం,సెప్టెంబర్ 5: సాయంపేటకు చెందిన ఆవుల ఓదెలు యాదవ్ ఇటీవల దుబాయిలో మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబానికి యాదవ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. ట్రస్ట్ తరపున విరాళాలు సేకరించారు. మండల కేంద్రంలో ట్రస్ట్ సహాయనిధి రూ.16,400 విలువైన చెక్కును అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గొర్రెల కాప రుల సంఘం మండల అధ్యక్షుడు జంగ మహేందర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తుమ్మల రాంబాబు యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ఆవుల లత యాదవ్, నాయకులు మల్లెత్తుల శ్రీనివాస్ యాదవ్, గెల్లు శేఖర్ యాదవ్, బూస లక్ష్మణ్ యాదవ్, నలిగేటి గట్టయ్య యాదవ్, కూకట్ల ఓదెలు, దాగేటి శంకరయ్య, భూమ య్య యాదవ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 5: మండలంలోని పెద్దబొంకూర్‌కు చెందిన కలవేన సమ్మయ్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తున్నదని విమర్శించారు. కొంత మంది దళారులు చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో నిర్మించిన అక్రమ కట్టడాల విషయంలో బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ముందుగా సమగ్ర భూసర్వే చేసిన తర్వాతే చెరువులు, శిఖం భూముల కబ్జాలపై చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట తాడ్ర సదానందం, గోషిక మోహన్, గౌతమ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబర్ 5: పెద్దబొంకూర్‌లో సర్వేనంబర్ 489/బీ 0-14 గుంటలు సాదా బైనామాపై పెద్దమనుషులంతా కలిసి డబ్బులు చెల్లించి తోటపల్లి సత్తయ్య నుంచి భూమి కొనుగోలు చేశామని గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు ఆ భూమికి సంబంధించిన పూర్తి వివరాలతో తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. దేవాలయం భూమిని కొందరు తమ భూమి అని, వారసులమని చెప్పుకుంటూ కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ చర్యలకు అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి పూర్తి వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ మిట్టపల్లి కనుకయ్య, మొగుసాల రమణారెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, కల్వల తిరుపతి గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కాటారం తరలిన బీసీ గురుకులం

మంథని రూరల్, సెప్టెంబర్5: వెంకటాపూర్‌లోని బీసీ గురుకుల హాస్టల్‌ను కాటారం మండల కేంద్రానికి తరలించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాటారానికి సంబందించిన బీసీ గురుకులంను వెంకటాపూర్ గ్రామంలోని ఎస్టీ కళాశాల భవనంలో నిర్వహించారు.ఈ క్రమంలో హస్టల్‌లో విద్యార్థుల సంఖ్య పెరగడం సరైన సవతులు లేని కారణంగా గతంలో విద్యార్థులు ధర్నా నిర్వహించగా స్పందించిన మంత్రి హస్టల్‌ను మొత్తంగా కాటారంలో ఉన్న మరె బిల్డింగ్‌కు షిఫ్ట్ చేయాలని ఆదేశించడంతో అధికారులు గురువారం హాస్టల్‌ను కాటారం తరలించారు.

పంట పొలాల పరిశీలన

మంథని, సెప్టెంబర్ 5: పట్టణ శివారులోని పలు పత్తి, వరి పంట పొలాలను మంథని ఏడీఏ అంజని గురువారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఆమె వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.